క్లుప్తంగా

వేల్పూరులో వైఎస్సార్ విగ్రహం ధ్వంసం



అచ్చంపేట: పల్నాడు జిల్లా వేల్పూరు గ్రామం బీసీ కాలనీలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేశారు. ముఖ భాగం ధ్వంసం చేయడంతో పాటు కుడి చేయి విరగొట్టిన ఘటన మంగళవారం ఉదయం వెలుగు చూసింది. మహానేత వర్ధంతి సందర్భంగా విగ్రహాన్ని కడిగేందుకు వెళ్లిన అభిమానులు విగ్రహం దుస్థితి చూసి ఆశ్చర్యపోయారు. జెడ్పీటీసీ తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి ధ్వంసమైన విగ్రహాన్ని సందర్శించారు. ఇది ముమ్మాటికి కావాలని చేసిన చర్యేనని.. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఎరువుల డీలర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

క్రోసూరు: మండలంలో ఎరువులను డీసీఎంఎస్, పీఏసీఎస్, ప్రైవేట్ డీలర్లు, రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు సరఫరా చేయనున్నామని.. ఎరువులతో పాటు ఇతర ప్రాడక్ట్ విక్రయిస్తున్నట్లు సమాచారం ఇస్తే తప్పక చర్యలు తీసుకుంటామని మండల ఏవో వేణుగోపాల్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎరువుల సరఫరా కేంద్రాలను ఎప్పటికప్పుడు మండల వ్యవసాయ అధికారి తనిఖీ చేస్తారని అన్నారు. ఈ ఏడాది జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు కలిసి ఎరువుల సరఫరా కేంద్రాలను తనిఖీ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా డీలర్లు నిబంధనలను అతిక్రమించినట్లయితే మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాలని కోరారు.

పారిశుద్ధ్యంపై చర్యలు చేపట్టాలి

అమరావతి: బస్టాండు సమీపంలోని గురుకుల పాఠశాల రోడ్డులో తాగి పడేసిన కొబ్బరి బోండాలు, పిచ్చి మొక్కలు, జంతువుల కళేబరాలు అధికంగా ఉన్నాయని.. దీంతో దుర్గంధం వస్తోందని మంగళవారం గ్రామస్తులు గ్రామపంచాయతీ అధికారులకు తెలియజేశారు. సమస్యను అధికారులు పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. కాలనీలో పందులు ఇష్టారాజ్యంగా తిరుగుతున్నా చర్యలు లేవని.. ఫలితంగా పిల్లలకు వ్యాధులు వస్తున్నాయని అన్నారు. సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ అధికారికి వినతిపత్రం అందించారు. గ్రామస్తులు, మహిళలతో పాటు ప్రజా సంఘాల కన్వీనర్ బి.సూరిబాబు, తోకల సూరిబాబు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థులు

అమరావతి: గుంటూరు జిల్లా తూములూరులో 8 జిల్లాల స్థాయిలో ఆదివారం నిర్వహించిన విద్యా భారతి గణిత విజ్ఞాన మేళాలో అమరావతి శ్రీ సరస్వతి శిశు విద్యా మందిర్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ మేళాలో వేస్ట్ మేనేజ్మెంట్, వాటర్ సేవింగ్, ఇన్నోవేషన్, సెన్సార్ వంటి ప్రయోగాలలో తమ వినూత్నమైన ఆలోచనలతో పసుపులేటి ప్రవీణ్ గోపాలకృష్ణ, ప్రజాపతి హరికృష్ణ, పులిపాటి ధృపద్, చిలుకూరి మహిధర్‌లు ద్వితీయ స్థానాన్ని గెలుచుకున్నారు. విజ్ఞాన మేళాలో ప్రతిభ చాటిన విద్యార్థులను పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు పులిపాటి వెంకట పవన్ కుమార్, శనగవరపు రామ మోహన్ శర్మ, కౌశిక ప్రసాద్, వారణాసి వెంకటేశ్వర శర్మ, శివ పార్వతి, గొళ్ళమూడి సుధీర్, మాజేటి అనుదీప్, శంకరమంచి శ్రీనివాస్, కాకాని జనార్ధన రావు, ప్రధానోపాధ్యాయులు కోలా వెంకటేశ్వరరావు అభినందించి జాతీయ స్థాయి పోటీలలో పాఠశాలకు, అమరావతికి గుర్తింపు తీసుకురావాలని కాంక్షించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అచ్చంపేట: స్థానిక 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ జి.శివకోటిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, వ్యాపారులు, చిన్నతరహా పరిశ్రమలవారు సహకరించాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

అచ్చంపేటలో ప్రజా దర్బార్ రేపు

అచ్చంపేట: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కోయ శ్రీనివాసరావు తెలిపారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ హాజరవుతారన్నారు. అన్ని ప్రభుత్వశాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది విధిగా హాజరు కావాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మండల ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

సెపక్ తక్రా జిల్లా జట్ల ఎంపికలు రేపు

సత్తెనపల్లి: పల్నాడు జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ బాల, బాలికల జిల్లా జట్ల ఎంపికలు సత్తెనపల్లి మండలం నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహిస్తున్నట్లు సెపక్ తక్రా అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ వి.పవన్‌కుమార్, పువ్వకాయల శివరామకృష్ణలు మంగళవారం తెలిపారు. ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు 2011 జనవరి 01 తర్వాత జన్మించిన వారై ఉండాలన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 12, 13 తేదీలలో అనంతపురం జిల్లా ఉరవకొండలో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఇతర వివరాలకు 87121 29398, 99851 86556 నంబర్లను సంప్రదించాలని కోరారు.

రాజన్నా.. నిను మరువలేమన్నా!

- వాడవాడలా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి
- రాజన్న విగ్రహాలు, చిత్రపటాలకు పూల మాలలతో నివాళులు
- అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాలను వాడవాడలా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహానేత రాజన్న విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలు చోట్ల పేదలకు పండ్లు, అన్నదానం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. రాజన్న చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు.



అచ్చంపేటలో కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చుక్కా చంద్రపాల్

సత్తెనపల్లి: పేదల సంక్షేమానికి కట్టుబడి జనరంజిక పాలన అందించిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని వైఎస్సార్ సీపీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయం, పట్టణంలోని 13వ వార్డు పొట్టి శ్రీరాములు పార్కు, గ్రంథాలయం, తాలూకా సెంటర్, రైల్వేగేట్, సత్తెనపల్లి మండలంలోని గ్రామాల్లో వర్ధంతి వేడుకలను నిర్వహించారు. పలు చోట్ల వైఎస్సార్ విగ్రహాలకు డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తాలూకా సెంటర్‌లో పేదలకు పులిహోర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజశేఖరుని సేవలను సుధీర్ భార్గవ్ రెడ్డి కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ నాయకులు బాసు లింగారెడ్డి, చల్లంచర్ల సాంబశివరావు, షేక్ నాగూర్ మీరాన్, రమావత్ కోటేశ్వరరావు నాయక్, జొన్నలగడ్డ ఆనంద్, షేక్ మౌలాలి, రాయపాటి పురుషోత్తమరావు, వేపూరి శ్రీనివాసరావు, అచ్యుత శివప్రసాద్, రాజవరపు శివ నాగేశ్వరరావు, చిన్నం మణిబాబు, ఇ.ఏడుకొండలు, షేక్ నాగూర్ భాష, షేక్ జలీల్, తుమ్మల వెంకటేశ్వరరావు, వరికల్లు కోటేశ్వరరావు, బండి మల్లికార్జునరెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, లోకా మాధవ, సయ్యద్ గోరా, మేడం ప్రవీణ్‌రెడ్డి, జూపల్లి పాల్, యాసారపు బాబు, మర్రి సుబ్బారెడ్డి, ఎంజేఎం రామ లింగారెడ్డి (చిన్నా), ఇందూరి నరసింహారెడ్డి, రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, షేక్ మహమ్మద్ గని, కాటుమాల డేవిడ్, విప్పర్ల కొండలు, శిరిగిరి వెంకట్రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు. సత్తెనపల్లి మండలంలోని గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు, మండల మాజీ యూత్ అధ్యక్షుడు కళ్లం విజయభాస్కరరెడ్డి, పార్టీ నాయకులు కొర్లకుంట వెంకటేశ్వర్లు, చిలుకా జైపాల్, కొమెర శివ శంకర్, నందిగం యల్లమంద, తిప్పిరెడ్డి సుజాత, కాల్వపల్లి రమేష్‌రెడ్డి, ఏకుల మనీషా, ఏకుల ముత్తయ్య, పల్లె గాబ్రీయేలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పట్టణంలోని గ్రంథాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చిట్టా విజయభాస్కరరెడ్డి పాల్గొన్నారు.

అమరావతి: రాజశేఖరరెడ్డి వర్ధంతిని మండల పార్టీ అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన అమరావతి రెవెన్యూ కచేరి సెంటర్‌లో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, నాయకులు, కార్యకర్తలు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రజల గుండెల్లో సజీవంగా నిలిచే మహా నాయకుడు రాజశేఖర రెడ్డి అని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంపా జ్వాలా లక్ష్మీనరసింహారావు, పార్టీ జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు అలా లక్ష్మీనారాయణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొండవీటి కోటేశ్వరరావు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నాయుడు సాంబశివరావు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఏకుల అన్నపాములు, జిల్లా పరిషత్ కో-ఆప్షన్ మెంబర్ షేక్ హుష్మీ, రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మంగిశెట్టి కోటేశ్వరరావు, రాష్ట్ర మాజీ డైరెక్టర్ వింతా శివనాగిరెడ్డి, ఎండ్రాయి, మునగోడు, పెదమద్దూరు గ్రామాల సర్పంచులు నాయుడు రాంబాబు, బంకా విష్ణు, జాష్టి శ్రీనాథ్, పెదకూరపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఆర్ఎంపీ బాక్టర్ల విభాగం అధ్యక్షుడు షేక్ షరీఫ్, వైకుంఠపురం, నరుకుళ్లపాడు ఉపసర్పంచ్‌లు గుబ్బా కృష్ణయ్య, నల్లిబోయిన శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు అళ్ల శ్రీనివాసరెడ్డి, రాయపాటి శివ, వీర రాఘవయ్య, వెంపా వాసు, పలుకూరి రోశిబాబు వెంకట్, చిల్కా సాంబయ్య, తేళ్ల రోశయ్య, రామకృష్ణనాయక్, జెట్టి నాగరాజు, అల్లాబక్షు, రఫీ, సల్మాన్, ఆదాం, తోకల సూరిబాబు, దారా ప్రసాద్, మహిళా నాయకులు గొంటూరు కుమారి, రత్నకుమారి, శేషారావు, బంకాబాబు, అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. మండలంలోని నెమలికల్లు, లేమల్లె, కర్లపూడి, ఎండ్రాయి, వైకుంఠపురం, దిడుగు, జూపూడి, అత్తలూరు, మునగోడు, ధరణికోట గ్రామాల్లో రాజశేఖరరెడ్డి విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు నివాళులు అర్పించారు.

అచ్చంపేట: పేదల పెన్నిధి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి అని పెదకూరపాడు ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. డాక్టర్ వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా స్థానిక వైఎస్సార్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజన్న సేవలను కొనియాడారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తమ్మా విజయప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ సీహెచ్ ఎస్సార్కే సాయిరెడ్డి, మాజీ ఎంపీపీ భూక్యా కృష్ణానాయక్, గ్రామ సర్పంచ్ షేక్ జాని, మాజీ సర్పంచ్‌లు కంభాల వీరబాబు, టీవీఎస్ మల్లిఖార్జునరావు, దళిత నాయకుడు సండెపోగు పున్నారావు, టౌన్‌పార్టీ కన్వీనర్ షేక్ సమరం, సొసైటీ మాజీ అధ్యక్షులు రంగయ్య, యల్లమందయ్య, బీసీ నాయకులు సాతర్ల శ్రీనివాసరావు, సంసోను, కమల్ సైదా, బీరువాల సైదా, కస్తాల శ్రీనివాసరెడ్డి, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ తిమోతి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని చల్లగరిగలో వైఎస్సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొని నివాళులర్పించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శంకరరావుకు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంగసాని నరసింహారెడ్డి, ఈవూరి శ్రీనివాసరెడ్డి, బీసీ నాయకు జి.గురునాథం, ఎస్సీ నాయకులు పాల్గొన్నారు. మాదిపాడు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శంకరరావు నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ మాది వెంకట్రావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దావీదు, షేక్ కరీం, దేవరశెట్టి శ్రీనివాసరావు, కంభాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మహానేతకు నివాళులు..

క్రోసూరు: క్రోసూరులోని నాలుగు రోడ్ల సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి ఓ మహిళ కొబ్బరికాయ కొట్టి.. దండం పెట్టి నివాళులర్పించారు. మహానేత వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆమె వైఎస్సార్ విగ్రహాన్ని చూసి వైఎస్సార్‌ను స్మరించుకున్నారు.

క్రోసూరు: రాజశేఖరరెడ్డి ఆశయాలను వైఎస్సార్‌సీపీ ముందుకు తీసుకువెళుతుందని పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. మంగళవారం దివంగత ముఖ్యమంత్రి, డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా క్రోసూరు నాలుగు రోడ్ల కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు కొండవీటి కోటేశ్వరరావు, చెన్నుపురెడ్డి పద్మా వెంకటేశ్వరరెడ్డి, చిల్కా పెదబాబు, క్రోసూరు మండల పార్టీ అధ్యక్షుడు వెలది అప్పారావు, క్రోసూరు సర్పంచ్ మల్లా చందమామ, ఎంపీపీ పి.కోటయ్య, జెడ్పీటీసీ షేక్ జమీలా, షేక్ గఫూర్, సొసైటీ మాజీ అధ్యక్షుడు అనుమలు కోటిరెడ్డి, తిప్పిరెడి అప్పిరెడ్డి, చిన్నబాబు, ఆవుల అంకిరెడ్డి, సయ్యద్ అబ్దుల్ రహీం, అల్లా, నరసింహారెడ్డి, అనుముల రోశిరెడ్డి, విప్పర్ల మాజీ సర్పంచ్ నర్రా వాసుదేవరావు, బాజీ, పట్టీల శ్రీనివాసరావు, కాల్వపల్లి ఏసురెడ్డి, గార్లపాటి దాసు, శ్రీనివాసరెడ్డి, షేక్ ఖాదర్, షేక్ ముస్తాఫా, చిల్కా దాసయ్య, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

దొడ్లేరు(క్రోసూరు): మండలంలోని దొడ్లేరు గ్రామంలో గ్రామ వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని నిర్వహించారు. మహానేత విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆవుల నరసింహారెడ్డి, భీంరెడ్డి మదన్ మోహన్ రెడ్డి, సయ్యద్ అబ్దుల్ రహీం, అల్లా, సయ్యద్ సైదా, కాటం వెంకటరెడ్డి, సోము మస్తాన్ రెడ్డి, గోవిందరెడ్డి, సిద్దిరెడ్డి సుబ్బారెడ్డి, ఆవుల సుధాకర్ రెడ్డి, కంభంపాటి నాగయ్య, కొల్లి ముత్యాలరావు, ఓర్చు వెంకటేశ్వర్లు, ఉసర్తి పెదకోటయ్య, మాణిక్యరావు, దగ్గుల కాశిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముప్పాళ్ళ: మండలంలోని అన్ని గ్రామాల్లో రాజశేఖర రెడ్డి వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యక్రమాల్లో పాల్గొని మహానేత విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చాగంటివారిపాలెం గ్రామంలోని తహసీల్దార్ కార్యాలయం, గోళ్ళపాడు గ్రామాల్లోని రాజన్న విగ్రహాలకు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డా.గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు, జిల్లా బూత్ కన్వీనర్ ఇందూరి నరసింహారెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ ఎంజేఎం రామలింగారెడ్డి, నాయకులు రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, యనమాల సింగయ్య, ఎస్కే ఖాశిం, చావా రమేష్, కళ్ళం శివరామిరెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, కిక్కురు రామిరెడ్డి, మండల యూత్ కన్వీనర్ సుభాని, కాటయ్య, బ్రహ్మారెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు. గోళ్ళపాడు కార్యక్రమంలో అన్నదానం చేశారు.

సత్తెనపల్లి: డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జ్ఞాపకాలు ఇంకా నిలిచే ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చుక్కా చంద్రపాల్ తెలిపారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం రాజశేఖరరెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చుక్కా చంద్రపాల్ మాట్లాడుతూ.. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజల సంక్షేమానికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరి జ్ఞానరాజ్‌పాల్, పీసీసీ కార్యదర్శి మాధంశెట్టి వేదాద్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ చాన్ బాషా, లక్ష్మయ్య, జిల్లెళ్ల పాల్‌రాజ్, కొరబండి ఆంథోనీ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నకరికల్లు: ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత రాజశేఖర్‌రెడ్డి అని సత్తెనపల్లి సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి అన్నారు. మండలంలోని చాగల్లు, దేచవరం, చీమలమర్రి, రూపెనగుంట్ల, చల్లగుండ్ల, నకరికల్లు, చేజర్ల, కుంకలగుంట, గుండ్లపల్లి, నర్సింగపాడు తదితర గ్రామాల్లో రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని మండల కన్వీనర్ భవనం రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. మహానేత విగ్రహాలకు పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డాక్టర్ గజ్జల నాగభూషణ్‌రెడ్డి, వనిపెంట వీరారెడ్డి, వైస్ ఎంపీపీలు మేడం ప్రవీణ్ కుమార్ రెడ్డి, దూదేకుల బాషా, అలపర్తి భాస్కరరావు, బిక్షమయ్య, పాలూరి రాజశేఖర్‌రెడ్డి, కోనంకి ఆదినారాయణ, గోగా యలమంద, కంతమనేని చందు, దొండేటి కోటిరెడ్డి, జక్కిరెడ్డి , మద్దం సురేష్, అంజిరెడ్డి, గుత్తికొండ నన్నేసా, పాశం పాపిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, రుసుం శ్రీనివాసరావు, శాగం చంద్రశేఖర్‌రెడ్డి, పరసా సాంబయ్య, తిరుమలశెట్టి సాంబయ్య, సలీల్, నాగులమీరా, మస్తాన్‌వలి పలు విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రాజుపాలెం: జనం గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన వ్యక్తి రాజశేఖర్‌రెడ్డి అని సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త డాక్టర్ గజ్జెల సుధీర్‌భార్గవ్ రెడ్డి, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి తెలిపారు. మండలంలోని గణపవరం పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహానికి వారు మాజీ మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డితో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బొలమాల నాగమల్లేశ్వరరావు, ఎంపీటీసీ మంచు నందనం, వైఎస్సార్ సీపీ యువ నాయకులు జంగం నరసింహారావు, చెవుల స్వామి, మాజీ ఎంపీపీ వేల్పుల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ గన్నుపల్లి వెంకటరమణ బుల్లిబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు తేలుకుట్ల చంద్రమౌళి, ఎస్కే జానీ, తదితరులు పాల్గొన్నారు. పులిచింతల నిర్వాసితుల కేంద్రంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహానికి మాజీ జీడీసీఎంసీ డైరెక్టర్ పాలువాయి ఆదినారాయణ, నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కొండమోడు జంక్షన్ కార్యక్రమంలో జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీత, శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ మేరీ, నాయకులు పెరుమాళ్ల మహేష్, అన్నపురెడ్డి రఘునాథ్‌రెడ్డి, రమేష్, రాము, జోష్, చంద్, తదితరులు పాల్గొన్నారు.

పెదకూరపాడు: పెదకూరపాడులో రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమానికి నంబూరు శంకరరావు హాజరై నివాళులు అర్పించి రాజన్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు బెల్లంకొండ మీరయ్య, పార్టీ నాయకులు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

బెల్లంకొండ: మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు అన్నపరెడ్డి నర్సిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు గాదె వెంకటరెడ్డి అధ్వర్యంలో రాజన్న వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండలంలోని గ్రామాల్లో జరిగిన పలు కార్యక్రమాల్లో కో-ఆప్షన్ మెంబర్ దరియా, మండల పార్టీ ఉపాధ్యక్షులు పాకాలపాటి మౌలాలి, గాలం రామకృష్ణ, మైనార్టీ అధ్యక్షుడు బడాబచ్చా, గడిపర్తి చినబాబు, తమ్మిశెట్టి శ్రీను, ప్రత్తి శ్రీనివాసరావు, దండా సత్యనారాయణరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు నరసింహానాయక్, శేషిరెడ్డి, రమణారెడ్డి, సైదయ్య, కంభంపాటి పాప, మారెళ్ల సాంబశివారెడ్డి, బాబూజీ, ఎంపీటీ సీలు రేగులగడ్డ శ్రీను, బద్దూరి వెంకట్రామిరెడ్డి, గాదె మిల్లు వెంకటరెడ్డి, మేకల వెంకటేశ్వర్లు, వేల్పుల కోటేశ్వరరావు, సిరిపురం మేస్త్రీ, వజ్రాల శ్రీనివాసరెడ్డి, రుద్రపాటి హుస్సేన్ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

పీసపాడు(క్రోసూరు): రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మండలంలోని పీసపాడు గ్రామంలో గ్రామ వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గొర్రెపాటి ప్రశాంతరాజు, విప్పల వెంకట్రామిరెడ్డి, విప్పల రాజశేఖరరెడ్డి, నందిగం రాజరావు, మహేష్, ప్రకాశ్, ఏసోబు, తదితరులు పాల్గొన్నారు.



పట్టణం పార్టీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి



13వ వార్డులో నివాళులర్పిస్తున్న సుధీర్‌భార్గవ్‌రెడ్డి



గ్రంథాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో..



పట్టణంలోని రైల్వేగేట్ వద్ద..



పట్టణంలోని తాలూకా సెంటర్‌లో..



వైఎస్సార్ విగ్రహం వద్ద కొబ్బరికాయ కొడుతున్న మహిళ



చల్లగరిగలో మహిళలతో రాజన్న విగ్రహం వద్ద శంకరరావు



తొండపి కార్యక్రమంలో..



గణపవరం పంచాయతీ కార్యాలయం వద్ద..



బెల్లంకొండ కార్యక్రమంలో నాయకులు..



పెదకూరపాడు బస్టాండ్ వద్ద నివాళులర్పిస్తున్న శంకరరావు



అన్నదాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



ఎండ్రాయిలో నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు



దొడ్లేరు గ్రామంలో నివాళులు అర్పిస్తున్న నాయకులు, అభిమానులు



చాగంటివారిపాలెంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద..



చాగల్లు కార్యక్రమంలో సుధీర్‌భార్గవ్‌రెడ్డి, పక్కన మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి

పర్యావరణ ప్రచారంలో విద్యార్థులను భాగస్వామ్యం చేయాలి

సత్తెనపల్లి: రాష్ట్ర, జాతీయ పర్యావరణ ప్రచారాల్లో విద్యార్థులను భాగస్వాములను చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎన్.ఆనంద్ కుమార్ అన్నారు. పట్టణంలోని హోలీ ఫ్యామిలీ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో పురపాలక సంఘం, ఐటీసీ వావ్ టీం స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఐటీసీ వావ్ టీమ్ వారు వెల్ బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ ప్రోగ్రాం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో శాస్త్రీయ పద్ధతుల్లో వ్యర్థాల నిర్వహణ అలవరచాలని సూచించారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇంటర్ స్కూల్ రీసైక్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్, ప్లానెట్ సీనియర్ బ్యాడ్జీలను బహూకరించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయసారథి, పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ సునీత కుమారి, సిస్టర్ సుశీల, వావ్ ఎన్విరాన్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ టీఎస్‌కే రియాజ్, షేక్ హాజరి షఫీ, విద్యార్థులు పాల్గొన్నారు.



సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులతో కమిషనర్ ఆనంద్ కుమార్

జాబ్‌మేళాలో 63 మందికి ఉద్యోగాలు

క్రోసూరు: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జాబ్‌మేళాలో 63 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించినట్లు జిల్లా ఉపాధికల్పనా అధికారి రవీంద్ర నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా నాయక్ మాట్లాడుతూ.. క్రోసూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ డ్రైవ్‌ను నిర్వహించగా 10 కంపెనీలు హాజరయ్యాయని తెలిపారు. కాగా 183 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారని.. వారిలో 62 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని వివరించారు. ముఖ్యఅతిథి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బీవీ రమాదేవి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ ఈ జాబ్ మేళా క్రోసూరులో నిర్వహించడం సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో స్కిల్ హబ్ కో-ఆర్డినేటర్ బి.అంజిరెడ్డి, రామకృష్ణారెడ్డి, వీరంజనేయులు, రమ్యా, కంపెనీ హెచ్‌ఆర్ ప్రతినిధులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రవీంద్రనాయక్